Regd. No. H/NL 18

పిడిప్రతి 40 పైసలు

శుక్రవారం 20-9-74

"ఆల్‌విటాల్"

నరముల పటుత్వము, రక్తపుష్టి
దీర్ఘశక్తి కలిగించి నూతనతేజస్సు
నొసంగును.
220 మి. లీ. రూ 6-50 లు
450 మి. లీ. రూ 12-00 లు
అన్ని మందులషాపులలోను దొరకును
కోరినవారికి కేటలాగు ఉచితం.
వి. యస్. ఫార్మా
రాయాజీవీధి, నెల్లూరు.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 46 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 38

పవర్ కెపాసిటర్సు

'పాల్జ్'- సైరోల్ సేవర్,
'ఆటోదిన్'- ఆటోమాటిక్ హెక్‌లైటు
డివ్సర్, సింగిల్ ఫేసింగ్ ప్రివెంటర్సు
ఓర్టేజి స్టెబిలైజర్సు, వైండింగ్ వైర్సు,
మరియు ఇండస్ట్రియల్ ఎలెక్ట్రికల్
ఎక్విప్‌మెంట్సు మా వద్ద కలవు.
పెబర్ ఎలక్ట్రిక్ ప్ర. లి.,
కన్సల్టింగ్ ఇంజినీర్స్
జిల్లా కోర్టు యెదుట - నెల్లూరు-3.

# మంత్రివర్గ వ్యవహారం....

మంత్రివర్గ విస్తరణకు 'మంచిరోజు' కోసం రాజకీయ జోతిష్యులు పంచాంగాలు తిరగేస్తున్నారు. రోజులు గడుస్తున్నాయి గాని ముహూర్తం కుదరడంలేదు. మొదట జరుగుతుందనుకున్న వినాయకచవితికి కూడా రోజు కలిసివచ్చినట్లులేదు. 'మంచి రోజు చూచి కొత్తమంత్రుల పేర్లు ప్రకటి స్తాన'న్న ముఖ్యమంత్రి మాట తప్పదుగాని మంచిరోజు నిర్ణయానికి ఆయన ఏ జోతి ష్యుణ్ణి సంప్రదిస్తాడో కాస్త తెలిసినా యీ ఊగులాట తప్పేది.

మొత్తంమీద ఆశలతలాగానే ఇంకా సాగిపోతోంది చాలామందికి. ముఖ్య మంత్రి లిస్టుకు ఇంకా కేంద్రంఆమోదం, పడలేదు. ఈలోగా కాంగ్రెసు అధ్య క్షుడు డాక్టరు శర్మ, దేశవ్యవహారాల మంత్రి దీక్షిత్ ఆ జాబితాను ఇస్త్రీ చేస్తు న్నట్టువుంది. ఎందుకంటే యీసారి గత పర్యాయం జరిగిన లోపాలు జరగ కూడదుకదా? అంటే సమైక్యవాదులకు, విభజన వాదులకు సరియైన నిష్పత్తి ఉండేట్లు, దానితోపాటు బడుగు వర్గాలు, మైనారిటీలకుకూడా న్యాయం జరిగేట్లు చూడాలికదా?

ముఠాల ప్రాతినిధ్యంతోపాటు ఉప ముఖ్యమంత్రిత్వం రద్దుకూడా పెద్ద

మా హైదరాబాదు విలేఖరి

సమస్యను చేశారు వందిమాగధులు. బి.వి. తర్వాత బసిరెడ్డి హాస్పిటల్‌లో ఉండడం చేత ఆయనమనుష్యులనేవారంతా గమ్మున ఊరుకున్నారు-అయినా బసిరెడ్డి ఆరోగ్యం చేకూరగానే ఆయననుఉపముఖ్యమంత్రిగా వెంగళరావు ప్రకటిస్తారనుకున్నారు. బడ్జెటు సమావేశాలు పూర్తి అయాయిగాని ఆయనకిమ్మనలేదు. కొత్త మంత్రుల నియామకంతో జరుగుతుందనుకుంటే ముఖ్యమంత్రి అసలు ఆ పదవినే రద్దు చేస్తున్నట్లుప్రకటించారు కాంగ్రెసుఅధిష్ఠాన వర్గం సమ్మతిపైనే ఆ నిర్ణయం జరిగిందో లేదోమాత్రం ఇంకాతేలలేదు.

ఏదైనా ఆ ప్రకటన బసిరెడ్డి హిత బృందాన్ని విభ్రాంతులను చేసింది. ఉప ముఖ్యమంత్రిత్వంవల్ల అదనంగావచ్చిపడే అధికారాలు లేకపోయినా ఆ హోదా వల్ల కలిగే మత్తు కొందరికి హాయినిస్తుంది. ఆ రోజుల్లోనే ఢిల్లీలో ముఖ్యమంత్రి ఇచ్చిన కడపజిల్లా కాంగ్రెసు కమిటీ అధ్యక్షుని పేరును బసిరెడ్డి కృషి ఫలితంగా మార్పు చేశారు.

అంటే బసిరెడ్డి, ముఖ్యమంత్రి మధ్య రాజకీయ సంబంధాలు సజావుగా లేవని స్పష్టంకదా! ఇటీవల బసిరెడ్డి వెంగళ్రావుల మధ్య విరోధమే ఏర్పడట్లు, బసిరెడ్డి తాలూకా మనుష్యులు ముఖ్యమంత్రిపై చాటుమాటుగా విమర్శలు వేస్తున్నట్టు వార్తలువస్తు న్నాయి ఉపముఖ్యమంత్రిత్వం బసిరెడ్డికి రాకుండా స్పీకరు రంగారెడ్డికి అవకాశాలు వుంటే వాటిని తారుమారుచేయడానికికూడా యీ అర్భాటాలు జరగవచ్చు.

మంత్రివర్గ విస్తరణ కాస్త నెమ్మదిమీద చేస్తే మంచిదని ముఖ్యమంత్రి ఉద్దేశం కాబోలు. అసలు యీవిషయాన్ని వెనక్కు

— కొరవ 6 వ పేజీలో

తాజావార్త

# ముఖ్యమంత్రికి ఢిల్లీపిలుపు!

ఏ. సి. వర్ధంతి సభలో పాల్గొనడానికి నెల్లూరు వచ్చిన ముఖ్య మంత్రి శ్రీ వెంగళరావుకు ఈరోజు (20 తేది) ఢిల్లీనుండి పిలుపు వచ్చింది వారు ఈరోజు రాత్రికి మద్రాసుచేరి, రేపు వుదయం ఢిల్లీ ఎగురుతున్నారు.

అనిర్ణయంగావున్న మంత్రివర్గ విస్తరణ చర్చలకై పిలుపు వచ్చి నట్లుంది. ఇచ్చివచ్చిన జాబితాలో తీసివేతలు, కూడికలు ఎన్ని వుండబోతాయో!

మంచి అవకాశము! అధిక లాభసాటి పొదుపుపథకం!

## శ్రీ నిధి ఫైనాన్స్ కార్పొరేషన్

10/192 సంతపేట :: నెల్లూరు.

## బెనిఫిట్ - కం - సేవింగ్సు స్కీము

25-9-74 బుధవారం ఉదయం 8-30 గం. నుండి 10-30 గం. లోపల
రంగనాయకులపేటలో శ్రీ మాదాల బాలతిమ్మయ్యగారి కళ్యాణమండపములో
ప్రథమ డ్రా జరుపబడును.

పై స్కీములో చేరదలచిన సభ్యులు కార్పొరేషన్ ఆఫీసునందు క్యాష్ చెల్లించి క్యాష్ సర్టిఫికేట్లు తీసుకొనవలయును.
సభ్యత్వ రుసుము రు 250 లు మాత్రమే.

భాగస్తులు

1. కారంశెట్టి పెదవెంకటేశ్వర్లు
బాలాజినగర్ - నెల్లూరు-2.
2. మంచికంటి రామసుబ్బయ్య
సుధా సిల్కుప్యాలెస్ పార్టనర్.
చిన్నబజారు-నెల్లూరు. ఫోన్ : 1112
3. కారంశెట్టి వెంకట్రామయ్య
శ్రీ లక్ష్మి ఇంజనీరింగ్ కంపెని.
ఉయ్యాలకాలువవీధి-నెల్లూరు. ఫోన్ : 1156
4. గొల్ల లక్ష్మినారాయణ
గుడ్లూరు (కందుకూరు తాలూకా).
5. మెంటా రమణమ్మ,
W/O మెంటా సుబ్బరాయుడు, పాన్‌బ్రోకర్స్.
గిడ్డంగివీధి-నెల్లూరు. ఫోన్ : 1201 పి. పి
6. తిరివీధి రమణయ్య
పాన్ బ్రోకర్స్. గిడ్డంగివీధి-నెల్లూరు.
7. నాళం రమణయ్య
టింబర్ మర్చంట్,
సుభాసచంద్రబోస్ రోడ్డు-నెల్లూరు. ఫోన్ : 905
8. గుమ్మిడేల వెంకటేశ్వర్లు
శ్రీనివాసా టింబర్ కంపెని,
సంతపేట-నెల్లూరు. ఫోన్ : 291
9. కారంశెట్టి వెంకటేశ్వర్లు
శ్రీ వెంకటేశ్వర ఫైనాన్స్ అండ్ పాన బ్రోకర్స్,
సంతపేట-నెల్లూరు. ఫోన్ : 1096

# నెల్లూరు గుబాళింపు
## విమర్శకులు

### ముఖ్యమంత్రి

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ఈరోజు 11 గంటలకు నెల్లూరు వచ్చారు; వి. సి. సమాధివద్ద పూజలకు హాజరైనారు; జి. వ. సమావేశంలో పాల్గొన్నారు; వి. సి. స్మృతికి జరుగుతున్న అన్నదానం తిలకించారు; గుమ్మపాటి విందును సేవించారు; విశ్రాంతి తీసుకుంటున్నారు. మధ్యాహ్నం వరకు జరిగిన కార్యక్రమం ఇది.

### పి. జి. సెంటర్

మన నెల్లూరికి పి. జి. సెంటర్ రాబోతుంది. ఎస్. వి. యూనివర్సిటీ ప్రాంతంలో నెలకొల్పబోయే రెండు కేంద్రాల్లో నెల్లూరు ఒకటిగా 17 తేది సిండికేట్ సమావేశం ఎన్నిక చేసింది మరొకటి కర్నూలు.

పి. జి. సెంటర్ను నెల్లూరుకు దక్కనివ్వకుండా చెయ్యడానికి ఒక సిండికేట్ ముఖ్యుడు తీవ్రంగా వాదించాడట. ఐతే శ్రీ జనార్దనరెడ్డి నెల్లూరు పక్షంగా ప్రతివాదన చేసినెగ్గారు; తన సిండికేటు సభ్యత్వాన్ని సార్థకం చేసుకున్నాడు. పి. జి. సెంటరు రూపురేఖాది విశేషాలు వైవారం,

-ఆరోజు జి. వ. సమావేశంలో ముఖ్యమంత్రికూడా నెల్లూరు పి. జి. సెంటరును గురించి ప్రస్తావించారు.

### లా కాలేజి

లాకాలేజికి యూనివర్సిటీ సిండికేట్ ఆమోదముద్ర పడింది- 17 తేది. అక్టోబరు 16 తేది నుండి క్లాసులు ప్రారంభం కావచ్చు. అప్పటికి హైస్కూలు మిడ్టెమిడగదులు పూర్తి కావుగనుక, టెంపొరరీగా పర్మినెంట్ ఫండాఫీసులో క్లాసులు ప్రారంభిస్తారట. రెండుమూడు నెలల తర్వాత వి. ఆర్. హైస్కూలు ఆవరణానికి మారుస్తారు.

లాకాలేజి ప్రిన్సిపాల్గా మద్రాసు లాకాలేజి ప్రొఫెసరు శ్రీబాలసుబ్రహ్మణ్యం నియమింపబడవచ్చునట. శ్రీ బాలసుబ్రహ్మణ్యం కావలివాసి; దాదాపు ముప్పయి ఏళ్ళుగా మద్రాసు లాకాలేజి ప్రొఫెసరుగా వున్నారు. ఇటీవల కొంతకాలం తిరుపతి లాకాలేజి ప్రిన్సిపాల్గాకూడా పనిచేశారు. ఆయన మన లాకాలేజికి అధిపత్యం వహించడం శుభసూచకమే!

### సోమశిల లేదు!

ఈ ఏటికి (1974-75) సోమశిల లేదు ఈ ఏటికి 20 లక్షలైనా కేటాయించాలను కుంటే వీలుపడలేదట. వచ్చేఏడుచేర్చడం, ప్రధానిచేత శంకుస్థాపన చేయించడం జరుగుతుందట. విఘ్నేశ్వరుని పెళ్లికి అన్నీ విఘ్నాలేనన్నట్లుగావుంది!

### వర్షం

వరుణదేముడు ఆలస్యంగానైనా కరుణించాడు: ఉత్తరకార్తెలోనైనా ప్రసన్నమైనాడు!

బుధవారంరాత్రి ఒక గంటసేపు కుంభవృష్టి.

ఏటికి నీళ్ళుకూడా వచ్చాయి.

### దారుణ హత్య

నెల్లూరు ఉస్మాన్సాహెబ్ పేటలో శ్రీ గ్రంధి ఆదినారాయణశెట్టి ఇంటి వెనుక భాగంలో కాపురముంటున్న 60 ఏళ్ళ వైశ్య వితంతువు అనంతమ్మను 19 తేది రాత్రి ఎవరో హత్యచేశారు. నగలు వగైరాలకోసం జరిగిన హత్యగా పండి వచ్చునంటున్నారు. వివరాలు తెలియడం లేదు.

రాత్రి హత్యజరిగితే శుక్రవారం మధ్యాహ్నంవరకు పోలీస్ ఆమ్మ పసికట్టి పెట్టుకున్నట్టులేదు. పోలీస్ ఉదాసీనత మరీ అన్యాయంగావుంది.

### ధాన్యం ధరలు

కలెక్టరుగారు 1300 టన్నులు అదనపు కోటా సంపాదించడం; డి. ఆర్. ఓ. గారి నిఘావర్యలు తీవ్రతరం కావడం; దొంగ నంబర్లు రావడం-ఈ అన్నికారణాలవల్ల ధాన్యం ధరలు మందగించాయి. కాని బియ్యంధరలు తగ్గలేదు, పెరగలేదు. దొంగ నంబరు బియ్యం కిలో రూ. 2-00 లవంతున అమ్మడానికి క్రొత్తగా డిపోలు ఏర్పాటైనాయి అంతధరకు ఆ బియ్యం షాపులో ఎవరు కొంటారు?

మొత్తానికి జిల్లాఅధికారవర్గం బియ్యం సరఫరా విషయంలో చాలా చురుగ్గా కదలింది; చర్యలు తీసుకున్నది. అభినందనీయమైన విషయం.

### నెల్లూరు బజారు

| | |
|---|---|
| మొలగొలుకులు పుట్టి | 1300-00 |
| దొంగనంబర్లు | 1000-00 |
| సజ్జలు | 1847-00 |
| రాగులు | 1630-00 |
| వేరుశనగకాయలు 10 కి. జి. | 28-00 |
| బంగారు (సవరెత్తు) | 368-00 |

### హైదరాబాదు లేఖ
(మొదటిపేజీ తరువాయి)

వుంచి జిల్లాలసందారానికియత్నిస్తున్నది. మళ్ళీ బుధవారానికి వెంగళరావులిస్టు అధిష్ఠానవర్గం ఆమోదం పొందకపోతే అక్టోబరు మొదటివారం వరకు వాయిదా పడినా ఆశ్చర్యంలేదు. పేర్లలో మార్పు అవసరమయితే వచ్చేవారం మొదటిలో ఢిల్లీనుండి ముఖ్యమంత్రికి పిలుపురావడం కూడా తధ్యం.

ఇన్నిచూస్తే కొత్తమంత్రుల ప్రమాణస్వీకారాలు చేయించేదాన్ని కొత్తగవర్నరుకే దక్కవచ్చును. సుఖాడియాకావచ్చు, కేంద్రమంత్రి రాజుబహదూర్ కావచ్చు- ఎవరైనా కొత్తగవర్నరుపేరు పదిరోజులలో ప్రకటన రావచ్చునని ముఖ్యమంత్రి చెప్పనే చెప్పారుకదా!

### కావలెను

వేదసంస్కృత ప్రాథమిక పాఠశాలలో పనిచేయుటకు పూర్తి అర్హతలు కలిగిన ఒక సెకండరీగ్రేడు టీచరు కావలెను. దరఖాస్తులను ఈనెల 28 వతేది లోపల చేరునట్లు ఈక్రింది అడ్రసునకు పంపవలెను.

Correspondent—
V & S. Elementary School
Mulapet — NELLORE-3


### రామకృష్ణ ఫైనాన్సు కార్పొరేషన్

స్టోనుహవుస్పేట – నెల్లూరు.

**S. B. స్కీము**

**16 డ్రా 11-9-74 తేది**

బహుమతి రు 100 వంతున

47 తన్నీరు మంజులవాణి D/O. మస్తానయ్య, ఆత్మకూరు.

424 యడ్లపల్లి వెంకటేశ్వర్లు, చిట్టి దామోదరం అండ్ సన్సు, నెల్లూరు.

**R. S. B. 46 వ డ్రా**

**16-9-74 వ తేది**

బహుమతి రు 300 వంతున

96 కోటంరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, బ్రాహ్మణపల్లె (కలువాయి)

470 దొంతంశెట్టి నిర్మల, W/O. చలపతి, నెల్లూరు

1340 కొండేటి సత్యనారాయణ S/O. రంగయ్య, నెల్లూరు

100 గుండ్లపల్లి చినమస్తానయ్య, S/O. రామయ్య, కలువాయి.

1425 వద్దిపులుసు నరశింహారావు S/O. సుబ్రహ్మణ్యం, కోవూరు.

మేనేజింగ్ పార్టనర్.
**వి. సూర్యనారాయణ.**



బస్సు, లారీ, కారు, ట్రాక్టరు,
యజమానులు, ప్రయాణీకులు మెచ్చుకునేవి!

NTR NELLORE

## ఎన్. టి. ఆర్. టైర్సు


ఫోను నంబరు 887

క్రొత్త టైర్ల డీలర్లు మరియు పెర్గాంటిన రీట్రెడర్సు

**15/16 సుబేదారు పేట - నెల్లూరు.**

బరువులను సునాయాసంగా మోసేందుకు-
ఎక్కువకాలం మన్నికకు- ఎక్కువ మైలేజి వచ్చుటకు-
ఎగుడుదిగుడు రోడ్లపై తట్టుకోగల శక్తికి-
ప్రయాణాలు సాఫీగా, ఆహ్లాదంగా జరిగేందుకు-
10 సంవత్సరముల అనుభవంతో,
శాస్త్రీయ పరిజ్ఞానంగల
ఎన్. టి. ఆర్. టైర్సు
వాడటంవల్లనే!

అన్నిరకములైన డిపార్టుమెంటులకు క్రొత్తటైర్లను, రిటుడు చేసిన క్రొత్తటైర్లను అప్రూవ్డ్ ధరలకు యివ్వబడును.



N. T. R. TYRES, NELLORE (A. P.)


Edited, Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press 170 Thipparajuvari Street, Nellore A. P.